క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

పాతపట్నం: మెళియాపుట్టి ఏకలవ్య పాఠశాల లో 2023–24 విద్యా సంవత్సరానికి ఆరో తర గతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు ప్రిన్సిపాల్ ఎం.వసంతరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లై న్‌లో స్వీకరించనున్నామని, ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న గిరిజన బాలబాలికలు అర్హులని పేర్కొన్నారు.

షిర్డీ సాయి విగ్రహానికి తాకిన కిరణాలు


షిర్డీ సాయి విగ్రహంపై పడిన సూర్యకిరణాలు

నరసన్నపేట: స్థానిక కలివరపుపేటలోని షిర్డీ సాయి ఆలయంలో సాయి విగ్రహానికి గురువా రం కూడా సూర్యకిరణాలు తాకాయి. ఉద యం ఆరున్నర గంటల సమయంలో సూర్యకి రణాలు నేరుగా షిర్డీసాయి విగ్రహాన్ని తాకా యని ఆలయ అర్చకులు పెల్లూరి విశ్వనాథం, ట్రస్టు సభ్యుడు సత్యనారాయణ రాజులు తెలి పారు. మంగళవారం మొదటి సారిగా సూర్యకి రణాలు తాకాయని, గురువారం రెండోసారి సూర్యకిరణాలు పడ్డాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

27న మండల సమావేశం

నరసన్నపేట: ఈ నెల 27న మండల సమావే శం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.మధుసూద నరావు గురువారం తెలిపారు. ఎంపీపీ ఆరంగి మురళి అధ్యక్షతన సమావేశం నిర్వహించను న్నామన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధర్మా న కృష్ణదాస్ హాజరవుతారన్నారు. అధికారులు పూర్తి వివరాలతో రావాలని సూచించారు. ఎం పీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో నీలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట


నీలమ్మ తల్లికి ప్రాణప్రతిష్ట చేస్తున్న సర్పంచ్, తదితరులు

నరసన్నపేట: మండలం జమ్ము గ్రామంలో గ ల నీలమ్మ తల్లి ఆలయంలో విగ్రహ పునఃప్రతి ష్ట గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం మండపారాధన, విగ్ర హాలకు ప్రాణ ప్రతిష్ట చేపట్టారు. అర్చకులు మావుదూరి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యే క పూజలు చేశారు. మహిళలు ముర్రాటలు సమర్పించారు. సర్పంచ్ వాన గోవిందరావు దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీడితోట వేలం ఖరారు

పోలాకి: మండలంలోని కోడూరు ప్రభుత్వ జీడితోట వేలంపాట గురువారం ఖరారైంది. మగతపాడుకు చెందిన పైల అప్పన్న ఏడాది పంటకాలానికి రూ.1.30 లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఎంపీడీఓ ఈశ్వరరావు నేతృత్వంలో మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ వేలంలో 8 మంది పాటదారులు పాల్గొన్నారు.

56 మందికి నేత్ర పరీక్షలు


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న జానకిరామయ్య

కొత్తూరు: మండలలోని కురిగాం పీహెచ్‌సీ పరిధి మాకవరంలో వైఎస్సార్ కంటి వెలుగు ఫేజ్–3 లో భాగంగా 56 మంది అవ్వాతా తలకు గురువారం కంటి పరీక్షలు నిర్వహిం చారు. పది మందిని శస్త్రచికిత్సలకు గుర్తించి నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరా మయ్య తెలిపారు. వీరికి శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఐఓఎల్ ఆపరేషన్ చేయిం చడం జరగుతుందన్నారు. దృష్టి లోపం ఉన్న 30 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసి నట్లు తెలిపారు. 16 మందికి మందులు పం పిణీ చేశామన్నారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి

సారవకోట: గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుప ర్చేందుకు సర్పంచ్‌లు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ విశ్వేశ్వరరావు సూచించారు. మం డల కేంద్రంలోని అవలింగి గ్రామంలో జగ నన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగం గా కొత్తూరు, సారవకోట సర్పంచ్‌లు, కార్యద ర్శులు, గ్రీన్ అంబాసిడర్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. చెత్త నుంచి సంపద కేంద్రాలకు తరలించిన తడి, పొడి చెత్తలను రీ సైక్లింగ్ చేయాలన్నారు. ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా పాల్గొన్నారు.

సేవలన్నీ ఒకేచోట

- అభివృద్ధి బాటలో గ్రామాలు
- సీఎం జగనమోహన్‌రెడ్డి పాలనలో సరికొత్త ఒరవడి
- ప్రభుత్వ కార్యాలయలకు శాశ్వత భవనాల నిర్మాణం

ఎల్.ఎన్.పేటలో గ్రామ సచివాలయ భవన సముదాయం


ఎల్.ఎన్.పేట:

చిన్న, చిన్న అవసరాలకు కూడా గతంలో మండ ల, డివిజన్, జిల్లా కేంద్రాలకు రోజుల తరబడి తిర గాల్సి వచ్చేది. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహ న్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పాలనలో సరి కొత్త ఒరవడి తీసుకువచ్చారు. గ్రామాల్లోనే సచివాల యాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్, పాల సేకరణ కేంద్రా లు ఏర్పాటు చేశారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే అర్హత పరిశీలించి వెంటనే మంజూరు చేసి, లబ్ధిదారుల ఇంటి వద్దకు తీసుకుని వెళ్లి అంద జేస్తున్నారు. ప్రభుత్వ సేవలను అందించేందుకు అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు గ్రామాల్లోనే అందుబాటులో ఉంటున్నారు.

అన్ని శాఖలకు భవనాలు

ప్రభుత్వ పరిపాలనలో భాగంగా అన్ని శాఖల అధి కారులు గ్రామ సచివాలయం నుంచి పరిపాలన అం దించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రెవెన్యూ, పోలీసు, వైద్యం, పంచాయతీ పాలన, రైతులకు సూచనలు, సాంకేతిక పరమైన సేవలు, భూముల సంబంధిత సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకా లు అమల్లో ఇబ్బందులు.. ఇలా అన్ని సమస్యలను పరిష్కరించటంతోపాటు అన్ని రకాల సేవలను అందించేందుకు అవసరమైన భవనాలు గ్రామ సచివా లయం పరిధిలో నిర్మాణం చేపడుతు న్నారు. గ్రామ సచివాలయంలోనే సర్పంచ్‌తో పాటు కొన్ని శాఖల అధి కారులకు ప్రత్యేక గదులు నిర్మిస్తున్నారు. రైతుల కోసం, వైద్య సేవలు కోసం ప్రత్యేక భవనాలు నిర్మాణం చేపడుతున్నారు.

సచివాలయాలు, ఆర్‌బీకేల వివరాలు ఇలా..

మండలం	గ్రామ సచివాయాలు	పూర్తయిన సచివాలయాలు	పూర్తయిన ఆర్బీకేలు
ఆమదాలవలస	19	09	02
బూర్జ	16	6	5
హిరమండలం	13	11	11
జలుమూరు	22	15	14
కొత్తూరు	27	17	10
ఎల్.ఎన్.పేట	12	10	11
మెళియాపుట్టి	21	08	07
నరసన్నపేట	24	22	18
పాతపట్నం	18	09	07
పోలాకి	23	12	05
పొందూరు	27	06	02
సారవకోట	20	10	12
సరుబుజ్జిలి	14	10	07

నిధుల మంజూరు ఇలా...

ప్రభుత్వ పరిపాలన అందించేందుకు భవనాల నిర్మాణం కోసం ఒక్కొక్క సచివాలయ భవనం నిర్మాణానికి రూ.40 లక్షలు, రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణానికి రూ.21.80 లక్ష లు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మా ణం కోసం రూ.17.50 లక్షలు, పాల వెల్లువ భవన నిర్మాణం కోసం రూ. 15.74 లక్షలు చొప్పున్న ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పలుచోట్ల శాశ్వత భవనాల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. కొన్నచోట్ల నిర్మా ణ దశలో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సేవలన్నీ తాత్కాళిక భవనాల్లో నిర్వహిస్తున్నారు.


ఎల్.ఎన్.పేటలో నిర్మాణం పూర్తి చేసుకుంటున్న రైతు భరోసా కేంద్రం


ఎల్.ఎన్.పేటలో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్

జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి



సీఎం జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన చేపట్టాక గ్రామాలు ఎంతో అభి వృద్ధి సాధించాయి. గ్రామ స్థాయిలోకి పరిపాలన తీసుకురావటంతో అన్ని వర్గాల వారికి ఎంతో మేలు జరిగింది. గతంలో రోజంతా పనులు మానుకుని, డబ్బులు ఖర్చుచేసుకుని అధికారుల చుట్టూ తిరి గేవారు. ఇప్పుడా ఆ పరిస్థితి లేదు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సేవలు అందజేస్తున్నారు.

– రెడ్డి జ్యోతిలక్ష్మి, ఎంపీపీ, ఎల్.ఎన్.పేట

మురుగునీరు వెళ్లేందుకు చర్యలు తీసుకోండి


అధికారులు, రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

- అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశం

కొత్తూరు: ఎస్సీ బాలుర వసతి గృహంలోకి వర్షం నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులకు టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం భారీ వర్షం కురవడంతో ఆ నీరు వసతి గృహంలోకి చేరింది. వ్యవసాయం కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం వసతి గృహం వద్ద ధర్నా చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న సబ్ కలెక్టర్ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బస ఏర్పాటు చేయడంతోపాటు అక్కడే భోజనాలు పెట్టాలని వార్డెన్ ఉమామహేశ్వరరావుకు ఆదేశిం చారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తడిచిన బియ్యం, పప్పులు, ఇతర వస్తులు వినియో గించవద్దని వార్డెన్‌కు సూచించారు. అనంతరం మురుగు నీటి కాలువను పరిశీలించి, రెవెన్యూ రికా ర్డులు తనిఖీ చేశారు. గతంలో ఈ కాలువ ద్వారా నీరు వెళ్లేందుకు గోర్జి (ప్రభుత్వ స్థలం) ఉన్నట్లు వీఆర్వో రాము తెలిపారు. రైతులు గోర్జిలో వేసిన మట్టిని తొలగించాలని అధికారులకు సబ్‌కలెక్టర్ ఆదేశించారు. దీంతో దిగువ ఉన్న రైతుల్లో గోగులు ప్రసాదరావు ఒప్పుకొన్నా.. మిగిలిన రైతులు నిరాక రించారు. మురుగునీరు హద్దబంగి గెడ్డలోకి పంపిం చాలని కోరారు. గెడ్డ ఎత్తుగా ఉన్నందున మురుగు నీరు అందులోకి వెళ్లదని ఆర్‌అండ్‌బీ జేఈ రాజశే ఖర్ వివరించారు. రైతులు, అధికారులు ఉమ్మడిగా మరోసారి కొలతలు వేయాలని సబ్ కలెక్టర్ ఆదేశిం చారు. సోషల్ వెల్ఫేర్ డీడీ గడ్డెమ్మ, తహసీల్దార్ పి.బాల, ఎంపీడీఓ పావని, ఈఓపీఆర్డీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలుర వసతి గృహంలోకి బదలాయింపు..

కొత్తూరు ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థుల ను.. బీసీ బాలుర వసతి గృహంలోకి బదలాయిం చినట్లు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డీడీ గడ్డెమ్మ తెలిపారు. మరమ్మతులు చేపట్టిన తరువాత అందు లోకి మార్చడం జరుగుతుందన్నారు.

రూ.5 లక్షలతో ఆర్టీసీ కాంప్లెక్స్ అభివృద్ధి


ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రూ.5 లక్షల తో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు శ్రీకాకు ళం ఆర్టీసీ 2వ డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్ మూర్తి అన్నారు. ర్టీసీ కాంప్లెక్స్‌ను డీఈఈ రవి కుమార్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు, తాగునీరు, కాంప్లెక్స్ బిల్డింగ్ మరమ్మతులు, రంగు లతో కూడిన పనులు త్వరలో ప్రారంభించనున్నామ న్నారు. ఇటీవల కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆర్టీసీ స్థలం 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం జరిగిందన్నా రు. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడ మే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆయనతోపాటు వైఎ స్సార్‌సీపీ నాయకుడు బి.నారాయణమూర్తి, ముర ళి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన


కేజీబీవీలో అవగాహన కల్పిస్తున్న స్ఫూర్తి టీమ్

సారవకోట: మండలంలోని పలు పాఠశాలల్లో జిల్లాలో పోలీసు శాఖ ద్వారా నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, నవతేజ, అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమం ద్వారా బాలికలు, మహిళలు ఏవిధంగా రక్షణ పొందాలో తెలియజేస్తున్నారు. విద్యారులు ఫోన్లు వాడకం వల్ల వచ్చే నష్టాలు, ఎదుర్కొంటు న్న సమస్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించా రు. సాయంత్రం మాకివలస కళాజాత కార్యక్ర మం ద్వారా ప్రజలకు చట్టాలు, మహిళల రక్షణకు తీసుకో వాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

చిరు ధాన్యాల్లో పోషక విలువలు అధికం


చీడివలసలో చిరుధాన్యాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

బూర్జ: చిరు ధాన్యాలు వాడకంపై ప్రజలకు అవ గాహన ఉండాలని వైకేపీ ఏపీఎం బాబూరావు, ఎం పీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు అన్నారు. చీడివలస గ్రామంలో వైకేపీ ఆధ్వర్యంలో గురువారం స్వయం సహాయ సంఘాల మహిళ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాటా డారు. చిరుధాన్యాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, క్రమం తప్పకుండా వాడటం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిరుధా న్యాలను సాగుతో రైతులకు పెట్టుబడి తగ్గుతుందని, దిగుబడులు అధికంగా ఉంటాయన్నారు. వైకేపీ ఏపీఎం మాట్లాడుతూ చీడివలస పంచాయతీలోని 40 మహిళా సంఘాలకు ఆసరా మొత్తం రూ.30,96,184 విడుదలైందన్నారు. ఈ సందర్భం గా గ్రామంలో చిరుధాన్యాల సాగుపై ర్యాలీ నిర్వ హించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేని నాగేశ్వరావు, సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి, ఎంఎం ఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ పాల్గొన్నారు.

సోనాలికకు సత్కారం


సోనాలికను సత్కరిస్తున్న కార్పొరేషన్ల డైరెక్టర్లు, స్థానికులు

నరసన్నపేట: తెలుగు రాష్ట్రాల్లో వివిధ స్థాయిల్లో నిర్వహించిన పాటల పోటీల్లో పాల్గొని మంచి ప్రతి భ చూపుతున్న బుద్దాల సోనాలిక మరింతగా రాణిం చి నరసన్నపేట ఖ్యాతిని ఇనుమడింపజేయాలని స్థానికులు ఆకాంక్షించారు. ఇటీవల హైదరాబాద్‌లో వాయిస్ ఆఫ్ హైదరాబాద్ పేరున నిర్వహించిన పోటీలో సోనాళిక మొదటి స్థానం పొందింది. ఈ సందర్భంగా నరసన్నపేటలో గురువారం సోనాలిక ను సత్కరించారు. కార్పొరేషన్ డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, పి.సాయిప్రసాద్, నరసన్నపేట ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు, ఎంపీటీసీలు వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, ఏపీపీ గొందు సత్యనారా యణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు బుద్దల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్టూరు పీహెచ్‌సీకి స్థలం కేటాయింపు

కొత్తూరు: మండలంలోని మెట్టూరు గ్రామంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రెవెన్యూ అధికారులు మెట్టూరు బిట్–1 ఆర్‌ఆర్ కాలనీలో గల వంశధార మిగులు భూమిని కేటా యించారు. జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి నుం చి ఆదేశాలు రావడంతో కేటాయించిన స్థలాన్ని కురిగాం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి శ్రీలక్ష్మికి అప్పగించినట్లు తహసీల్దార్ పి.బాల గురువారం తెలిపారు. పది నెలలు కిందటే స్థలం కేటాయించిన ప్పటికీ.. అప్పట్లో ఫిర్యాదులు రావడంతో జాప్యం జరిగిందన్నారు. ఈ సమస్య పరిష్కారం కావడంతో స్థలాన్ని అప్పగించామన్నారు. ఇప్పటికే మెట్టూరు పీహెచ్‌సీకి రెండు వైద్యాధికారులు పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక పోస్టులో వైద్యాధికారిని ప్రభుత్వం నియమించిందన్నారు. ప్రస్తుతం ఈ వైద్యాధికారి కురిగాం పీహెచ్‌సీలో పనిచేస్తున్నట్లు తెలిపారు. పీహెచ్‌సీ నిర్మాణం పూర్త యిన వెంటనే వైద్య సేవలు అందజేస్తామన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన


నేలకొరిగిన మొక్క జొన్న పంటను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

హిరమండలం: ఇటీవల ఈదురుగాలులతో కురిసిన వర్షాలకు మండలంలోని ఎంఎల్‌పురంలో నేలకొరి గిన మొక్కజొన్న పంటను టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలిం చారు. ఈ–క్రాప్‌లో పంట నమోదై, ఈకేవైసీ చేయిం చుకున్న ప్రతీరైతు పంటను వ్యవసాయ సిబ్బంది, వీఆర్వోలు పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాల న్నారు. ఏఓ పర్యవేక్షించి నివేదికలు తయారుచేయా లన్నారు. ఏఓ బి.సంధ్య మాట్లాడుతూ మండలం లో సుమారు 337 హెక్టార్లలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారన్నారు. మండలంలో సాగుచేస్తున్న అన్ని రకాల పంటలు ఎంత మేర నష్టం వాటిల్లిందో వాటిని వీఆర్వోలు, వీఏఏలు గుర్తించి నివేదికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. తహసీ ల్దార్ బి.మురళీమోహన్, వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

దేశ ప్రజల క్షేమం కోరి ఉరికంబాలన్ని ఎక్కి ఆంగ్లే యులను హడలెత్తించిన భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


నరసన్నపేట: కోమర్తిలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూ డెమోక్రసీ నాయకులు, గ్రామస్తులు


పాతపట్నం: ఆదర్శ పాఠశాలలో భగత్‌సింగ్ విగ్రహానికి రిబ్బన్ వేస్తున్న ఉపాధ్యాయులు


మెళియాపుట్టి: జలకలింగుపురంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువత

28న మార్కెట్ ఆశీల వేలం

హిరమండలం: ఈ నెల 28న మేజర్ పం చాయతీ హిరమండలం పరిధిలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్‌లో రోజువారీ ఆశీలు వసులు చేసేందుకు వేలం నిర్వహించను న్నారు. ఈఓ మూర్తి గురువారం తెలిపారు. పంచాయతీ కార్యలయలంలో ఉదయం 11 గం టలకు వేలం ఉంటుందని ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలన్నారు. సాల్వన్సీతోపా టు ధరా వత్తు కింద రూ.30 వేలు చెల్లించాల్సి ఉంటుంద న్నారు. ఇతర వివరాలకు మేజర్ పంచాయ తీ కార్యాలయలంలో సంప్రదించాలన్నారు.

పాలసేకరణ కేంద్రం ప్రారంభం

పొందూరు: మండలంలోని గోకర్నపల్లి గ్రామం లో జెర్సీ డైయిరీ పాల సేకరణ కేంద్రాన్ని శ్రీకా కుళం జెర్సీ డైయిరీ పాంట్ ఇన్‌చార్జి జి.దివాకర రావు గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ తర పున ఉచితంగా పశు దాణా బస్తా ఇస్తామని, మూడు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంప్ నిర్వ హిస్తామన్నారు. ప్రతీ ఆవుకు ఇన్సురెన్స్ చేయి స్తామన్నారు. పాలసేకరణ ఏజెంట్ కె.ఎస్.అప్ప లనాయుడు, లబ్ధిదారులుపాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

పొందూరు: ఎస్.ఎం.పురం ప్రాజెక్టు పరిధిలో పొందూరు, జి.సిగడాం, ఎచ్చెర్ల మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పొందూరు మార్కెట్ యార్డు ఆవరణలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (సీడీఎఫ్) మోడల్‌పై బెజ్జిపురం యూత్‌క్లబ్ బాల వికాస్ ప్రాజెక్టు సమన్వయకర్త ఎం.ప్రసాదరావు గురువారం శిక్షణ ఇచ్చారు. సీడీఎఫ్ మోడల్ కర్నాటక రాష్ట్రంలో అన్ని అంగ న్‌వాడీ కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహిస్తు న్నారని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోని బాలలు కూడా ప్రయోజనం పొందాలని ఆ మేరకు అం గన్‌వాడీ కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాల న్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ పాపినాయుడు, శిక్షణ కార్యక్రమం రీసోర్స్ పర్సన్ అప్పలనా యు డు, ప్రాజెక్టు సభ్యులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

25న మండల సమావేశం

కొత్తూరు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25 తేదీ ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఎం .పావని గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ పూర్తివి వరాలతో హాజరుకావాలన్నారు.

రక్షణ గోడలు బాగుచేయాలి


ఏఎల్‌నగరం జంక్షన్ వద్ద శిథిలమైన రక్షణగోడ

సరుబుజ్జిలి: మండలంలోని ఆర్‌అండ్‌బీ రహదా రిలో బ్రిడ్జీల రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకు న్నాయి. దీనివలన బ్రిడ్జీల ప్రదేశంలో వాహనాలు ఓవర్‌టేక్ చేసే సమయంలో ప్రమాదాలు జరుగు తున్నాయి. రాత్రివేళల్లో కొత్తవారు ప్రయాణం చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు రక్షణ గోడలు మరమ్మతులు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

నేటి కార్యక్రమాలు

వేలంపాట..

ఆమదాలవలస: పట్టణంలోని మార్కెట్‌లో రోజువా రి ఆశీలు, చింతాడ వారపు సంతలో ఆశీలు, కబేలా ఫీజు వసూలు హక్కుల కోసం 2023–24 సంవత్స రానికి బహిరంగ వేలంపేట శుక్రవారం నిర్వహించ నున్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కె.అప్ప లనాయుడు గురువారం తెలిపారు. మధ్యాహ్నం 4 గంటల నుంచి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలంపాటలో అవసరమైనవారు పాల్గొనాలని తెలిపారు. మున్సి పల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియమ నిబంధలతో ఈ వేలంపాట నిర్వహిస్తామన్నారు.

కిడ్నీ వైద్య శిబిరం..

మెళియాపుట్టి: ఈ నెల 24వ తేదీన మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వైద్య శిబి రం నిర్వహించనున్నట్లు వైద్యురాలు గ్రీష్మ గురువా రం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నుంచి కిడ్నీ వైద్య నిపుణులు రాకేష్ రోగులను పరీక్షిస్తారన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులు పం పిణీ చేస్తారన్నారు.

ద్విచక్ర వాహనాల వేలం..

ఆమదాలవలస: పట్టణంలోని ఎస్ఈబీ పోలీస్ స్టేష న్ పరిధిలో గత ఏడాదిలో వివిధ కేసుల్లో పట్టుపడిన ద్విచక్ర వాహనాలను శుక్రవారం స్టేషన్ వద్ద నిర్వ హించనున్నారు. ఈ మేరకు ఎస్ఈబీ సీఐ కె.సునీల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద యం 10 గంటలకు మెట్టక్కివలసలో గల ఎస్ఈబీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించాలని, ఆధార్‌కార్డు తీసుకుని రావాలన్నారు.

ఆలయాల హుండీ కానుకల లెక్కింపు..

పాతపట్నం: మండల కేంద్రంలోని నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం హుండీ కానుకలను ఈ నెల 24వ తేది శుక్రవారం ఉదయం పది గంటలకు లెక్కినంచనున్నట్లు ఆలయ ఈఓ వి.వాసుదేవరావు గురువారం తెలిపారు. అలాగే పాతపట్నం మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న వేంకటేశ్వర ఆలయం హుం డీ కానుకలను 24వ తేదీ మధ్యాహ్నం మూడు గంట లకు లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు డ్రస్ కోడ్ పాటించి లెక్కింపునకు హాజరుకావాలని కోరారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకలు..

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట గ్రామంలో ని అభయాంజనేయ పంచముఖ గణపతి, షిర్డీసా యిబాబా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు నిర్వాహిస్తున్నట్లు కమిటీ సభ్యులు గురువా రం తెలిపారు. శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూ జతో ప్రారంభమవుతాయన్నారు. ఆదివారం భక్తుల కు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉం టుందన్నారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఆలయ వార్షికోత్సవ పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.